క్లుప్తంగా

చేవెళ్ల నుంచి తిరుపతికి పాదయాత్ర

చేవెళ్ల: చేవెళ్ల నుంచి తిరుమలతిరుపతి వరకు పాదయాత్రగా పలువురు భక్తులు బయలుదేరి వెళ్లారు. గురువారం చేవెళ్లలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద పూజలు చేసుకొని పాదయాత్ర ప్రారంభించారు. చేవెళ్ల మండలానికి చెందిన పలువురు భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు ఈ యాత్ర ప్రారంభించినట్లు చెప్పారు. అనంతరం వారికి అయ్యప్పస్వాములు సంఘీబావం తెలిపారు. పాదయాత్రను విజయవంతంగా ముగించుకోవాలని కోరారు.

దాతల సహకారం మరువలేనిది

మొండివాగు పాఠశాల హెచ్‌ఎం సరిత



రోటరి క్లబ్ సభ్యులను సన్మానించిన ఉపాధ్యాయులు

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని మొండివాగు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత అన్నారు. చేవెళ్ల మండలంలోని మొండివాగు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రోటరీక్లబ్ ఆఫ్ చందనగర్ పాఠశాలకు పెయింటింగ్ వర్క్స్ చేయించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో రోటరీక్లబ్ సభ్యులను సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ ప్రధాన కార్యదర్శి రంజిత్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు సుభాష్, సభ్యులు భారతి, చేవెళ్లస్వామి, ఎన్కేపల్లి పాఠశాల హెచ్‌ఎం మునీర్‌పాషా, పాఠశాల ఉపాధ్యాయులు డి. క్రిష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



సాయం చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

కేశంపేట: మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో సిలివేరు శ్రీశైలం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దాతలు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ. 10వేలు, ఎంపీపీ ఎల్గనమోని రవీందర్ యాదవ్, స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, కుర్వగూడెం నర్సింలు రూ.5వేల చొప్పున్న గురువారం సాయం అందించారు. ఉప సర్పంచ్ అబ్బి సుందరయ్య, పల్లాటి లక్ష్మీనారాయణ, శివయ్య, కటికే ప్రభాకర్, నర్సింలు, యాదయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్: కడ్తాల్ మండలం కానుగుబావితండాకు చెందిన ధోళి అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు శారద పరామర్శించి ట్రస్ట్ తరఫున రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ఉపసర్పంచ్ శారద, నాయకులు బీక్యానాయక్, టీక్‌లాల్, రాజు, పాండు, లక్ష్మణ్, బాలు, శ్రీను, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

నేడు అంబేడ్కర్ జీవితంపై నాటకం

కొడంగల్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవిత చరిత్ర, విజయాలపై శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు నాటకం ఏర్పాటు చేసినట్లు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులు తెలిపారు. అభ్యుదయ కళా వేదిక ఆధ్వర్యంలో ప్రదర్శన ఉంటుందని అన్నారు. తాండూరు పట్టణంలోని గగరాణి గార్డెన్స్ సీతారాంపేటలో ఉంటుందన్నారు. విద్యావంతులు, ఉద్యోగులు, అంబేడ్కర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న భక్తులు

మహేశ్వరం: మండల కేంద్రంలోని మావురాల ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, పూజా కార్యక్రమాలు గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయంలో మండప పూజలు, ధాన్య నివాసం, శాంతి హోమం, బలిహరణం, పుష్పదివాసం, అభిషేకం, కుంకుమార్చన చేశారు. ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు. మహేశ్వరం గ్రామ సర్పంచ్ ప్రియాంక, శివగంగ రాజరాజేశ్వర ఆలయ డైరెక్టర్ చంద్రయ్య ముదిరాజ్, బీఆర్‌ఎస్ యువ నాయకులు రాజేశ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల్లో గురువారం ప్రజా పాలన ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. అధికారులు అవసరం ఉన్నచోట ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్



చేవెళ్ల గ్రామ పంచాయతీ వద్ద దరఖాస్తు ఫారాలను అందిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



శంకర్‌పల్లి: దరఖాస్తులను స్వీకరిస్తున్న సాత విజయలక్ష్మి



కొత్తూరు: దరఖాస్తులు స్వీకరించిన వీర్లపల్లి శంకర్



షాబాద్: దరఖాస్తులు తీసుకుంటున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



షాబాద్: దరఖాస్తులు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భార్గవరామ్, సర్పంచ్ ఇస్మత్‌బేగం



శంకర్‌పల్లి: జనవాడలో దరఖాస్తులు అందజేస్తున్న అధికారులు



కేశంపేట: లబ్ధిదారుతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మొయినాబాద్‌రూరల్: దరఖాస్తులను స్వీకరిస్తున్న సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలు మంజుల



మొయినాబాద్: సురంగల్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏపీ రాగమ్మ



మొయినాబాద్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి



షాద్‌నగర్ రూరల్: మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్



మొయినాబాద్‌రూరల్: ఎన్కెపల్లిలో పంచాయతీ కార్యదర్శిని దరఖాస్తు అడుగుతున్న గ్రామస్తులు



సుదర్శన్‌గుప్తాకు నారికేళ పూజ చేస్తున్న గురుస్వాములు

ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజ

కేశంపేట: లింగంధన గ్రామంలో గుబ్బ సుదర్శన్ గుప్తా 18వ పడిపూజ (నారికేళ) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎల్గనమోని అంజయ్యయాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణగౌడ్, మధుసూదన్‌గౌడ్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని చేవెళ్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి భీంభరత్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో శివక్రిష్ణారెడ్డి స్వామి నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, శంకర్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ సాత ప్రవీణ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రావు బారు

మొయినాబాద్‌రూరల్: రక్తదానంతో ప్రాణదాతలు కావాలని చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రావు బారు అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ సమీపంలోని చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాలలో మేనేజ్‌మెంట్ రమేష్‌బాబు పుల్లా, మధుసూదన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డిల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావు బారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదన్నారు. చిలుకూరు బాలాజీ కళాశాలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ భాస్కర్, రామారావు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ సిరోజా, నీలోఫర్ ఆసుపత్రి వైద్యులు బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేందర్‌నాయక్, రక్తదాన కోఆర్డినేటర్ డి.రమాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం

తలకొండపల్లి: మండల పరిధిలోని రాంపూర్ శ్రీ వేంటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం తెల్లవారుజామున రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి రథశాల వరకు ఊరేగింపు నిర్వహించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, ఈఓ స్నేహలత, క్లర్క్ ఆంజనేయులు, శివ, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిభావంతో ముక్తి



పూజలో పాల్గొన్న భక్తులు

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: భక్తిభావంతో ముక్తి లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కంసాన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ బసిరెడ్డి పద్మ, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి, శివలింగ, మహాగణపతి, కుమారస్వామి, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం దేవాలయ ఆవరణలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠాపన, బలిహరణం, శాంతి కల్యాణం వంటివి నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారం మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో పట్టణాలు, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరూ భక్తితో మెలగాలని పెద్దలను గౌరవించాలన్నారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు..

విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్‌రెడ్డి దంపతులు ఎమ్మెల్యేను సన్మానించారు. బాల్‌రాజ్‌గౌడ్, బుజ్జిబాబు నాయక్, యాదయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

కొత్తూరు: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. కొత్తూరు పట్టణంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ దేవతల ఆలయ నిర్మాణ పనులకు గురువారం నిర్వహించిన పూజలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయాల నిర్మాణాలతో భక్తిభావం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జె. సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, దేవేందర్‌యాదవ్, సదానంద్‌గౌడ్, వేణుగోపాల్‌గౌడ్, మాదారం నర్సింలు పాల్గొన్నారు.

దరఖాస్తుల వెల్లువ

మొయినాబాద్: మొయినాబాద్ మండలంలో మొదటి రోజు ప్రజాపాలనలో 1657 దరఖాస్తులు వచ్చాయి. చిలుకూరులో 293, అజీజ్‌నగర్‌లో 224, అమ్డాపూర్‌లో 150, కనకమామిడిలో 134, హిమాయత్‌నగర్‌లో 110 దరఖాస్తులు వచ్చాయి. మిగతా గ్రామాల్లో వంద లోపే దరఖాస్తులు రాగా నక్కలపల్లిలో ఒకే ఒక్క దరఖాస్తు వచ్చింది.

నేడు శెట్టిపల్లిలో ఎంపీ పర్యటన

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శెట్టిపల్లిలో శుక్రవారం జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి పాల్గొంటారని సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాసమాఖ్య భవనం శంకుస్థాపన, సీసీరోడ్ల ప్రారంభోత్సవం ఉంటుందని అలాగే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సింగరేణిలో గెలుపుపై సంబరాలు

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి
- విజయంపై చేవెళ్లలో సంబరాలు



చేవెళ్లలో సంబరాలు చేసుకుంటున్న ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు

చేవెళ్ల: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీపీఐ అనుబంధ సంస్థ ఏఐటీయూసీ ఘన విజయం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి, జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల తర్వాత ఏఐటీయూసీకి పట్టం కట్టిన కార్మికులకు అభినందనలు తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు భవిష్యత్‌లో తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్మికులంతా ఐక్యమత్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండీ మగ్బూల్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, ప్రధాన కార్యదర్శి శివయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, విజయమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

- ఘనంగా ఆవిర్భావ దినోత్సవం
- పార్టీ జెండా ఆవిష్కరణ



మొయినాబాద్‌లో జెండా ఎగురవేస్తున్న షాబాద్ దర్శన్

షాబాద్: కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని షాబాద్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన ప్రవేశపెట్టారన్నారు. దీని కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, రవీందర్, ఖాజామీయా పటేల్, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: దేశ ప్రజలందరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్‌కే చెల్లుతుందని పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ అన్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో జెండా ఎగురవేసి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పేదల కోసమే పనిచేస్తుందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక సైతం ప్రజా పాలన పేరుతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాణయ్య, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, ఎంపీటీసీలు రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వీరభద్రస్వామి, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో..

శంకర్‌పల్లి: కాంగ్రెస్ నిరంతరం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని మండల అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్‌గుప్తా పేర్కొన్నారు. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎజాస్, రవిందర్‌రెడ్డి, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.